పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శనివారం | 10 ఆగస్టు 2024 | పేజీలు 8


# హైదరాబాద్ కు మరో బయోటెక్నాలజీ కంపెనీ..
# ఆమ్ జాన్ కంపెనీతో సీఎం రేవంత్ ఒప్పందం



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాలో పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి పెట్టుబడుల విషయంలో వేగంగా అడుగులు వేస్తున్నారు. అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ సంస్థ అయిన ఆమ్ జాన్ కంపెనీ.. హైదరాబాద్ లో భారీ పెట్టుబడులకు సిద్ధం అయ్యింది. శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆమ్ జాన్ కంపెనీ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ విభాగంతో.. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఒప్పందం చేసుకున్నారు. బయోటెక్నాలజీ దిగ్గజ సంస్థ ఆమ్జెన్ హైదరాబాద్ లో టెక్నాలజీ,

-మిగతా 2లో




# పైలెట్ ప్రాజెక్ట్ కింద..!
# ప్రభుత్వ భూముల సర్వే..!

## త్వరితగతిన గూగుల్ మ్యాప్‌లో (కేఎంఎల్ మ్యాప్) పొందు పరచాలని కలెక్టర్ ఆదేశాలు..

- మేడ్చల్ జిల్లాలోని రెవెన్యూ అధికారులతో భూముల సర్వేపై అత్యవసర సమావేశం..
- జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ గౌతమ్ పోట్రు సమీక్ష..
- ప్రభుత్వ నిబంధనల మేరకు ఖచ్చితమైన ప్రమాణాలతో జిల్లాలో భూముల సర్వే..
- సర్వేలో నిషేధిత భూములు,రక్షణ శాఖ, అటవీశాఖ, సీలింగ్ భూములు, అసైన్డ్ భూములు..
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన భూములు పక్కాగా సర్వే నిర్వహించాలి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 9:** ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా మేడ్చల్ జిల్లాలోని ప్రభుత్వ భూముల సర్వేను పైలెట్ ప్రాజెక్టు క్రింద నిర్వహించి..! వెంటనే గూగుల్ (కెఎంఎల్ మ్యాప్) లో పొందు పరచాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు రెవెన్యూ అధికారులను ఆదేశించారు.. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో..! రెవెన్యూ అధికారులతో జిల్లాలోని భూముల సర్వేపై అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ గౌతమ్ సమీక్షించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఖచ్చితమైన ప్రమాణాలతో జిల్లాలోని నిషేధిత భూములు, రక్షణ శాఖ, అటవీశాఖ, సీలింగ్ భూములు, అసైన్డ్ భూములు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన భూములను సర్వే చేసి, ఎలాంటి పొరపాటు లేకుండా పక్కాగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు.. ఆ భూముల వివరాలను సాంకేతికంగా కిహోల్ మార్కప్ లాంగ్వేజ్ (కె.ఎం. ఎల్) మ్యాప్ (గూగుల్) లో త్వరితగతిన పొందు పరచాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.. ఎల్ఆర్ ఎస్‌లో భాగంగా లేవట్‌ల రెగ్యులరైజేషన్, బిల్డింగ్ పర్మిషన్స్ టిజి-ఐపాస్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారికి కె.ఎం.ఎల్ మ్యాప్‌లో సూచించబడిన భూముల వివరముల ప్రకారము అనుమతులు ఇచ్చుటకు సులభతరం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.. ఈ భూముల వివరాలను మండల స్థాయి, రెవెన్యూ డివిజన్ స్థాయి, జిల్లా స్థాయిలో శాశ్వత రికార్డులుగా సిద్ధం చేసి భద్రపరచాలని కలెక్టర్ గౌతమ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రక్షణ శాఖ, అటవీశాఖ భూములకు సంబంధించి సరిహద్దులను గుర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, తహశీల్దార్‌లు, సంబందిత అధికారులు పాల్గొన్నారు..





రెవెన్యూ అధికారుల సమావేశంలో కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..



# స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు..
# ఘనంగా నిర్వహించాలి..

- మేడ్చల్ జిల్లా కలెక్టరు గౌతమ్ పొట్రు అధికారులకు దిశానిర్దేశం చేశారు..
- పోలీస్ గౌరవ వందన స్వీకరణ, బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష..
- త్రాగునీరు, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచన
- విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు..
- ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు సేవా పురస్కారాలు, ప్రశంసా పత్రాలు..
- అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియచేసే స్టాల్స్ ఏర్పాట్లపై సమీక్ష..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 9:** స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు అధికారులను ఆదేశించారు. ఈ నెల 15న కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించబోయే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం లోకల్‌బాడీస్ అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, రెవిన్యూ

-2 లో



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

## నడిగడ్డ నాగుల ఎల్లమ్మ ఆలయం..
# నూతన విగ్రహ ప్రతిష్ఠ..

- బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని ఎల్లమ్మ తల్లి ఆలయంలో ధ్వజస్తంభ మహోత్సవం..
- బౌరమ్మగుడి ఆలయ ధ్వజస్తంభం వార్షికోత్సవంలో ఎమ్మెల్యే వివేకానంద పూజలు..
- కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..

-3 లో

# స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు.. ఘనంగా నిర్వహించాలి..





**కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, రాధికా గుప్తా..**

**వివిధ శాఖల జిల్లా అధికారులు..**

- మొదటి పేజి తరువాయి

అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జిల్లా అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. పోలీస్ గౌరవ వందన స్వీకరణ, బందోబస్తు ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.. స్టేజ్, సిటింగ్, పి.ఎ. సిస్టమ్, త్రాగునీరు, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ముఖ్య అతిథి ప్రసంగం రూపొందించాలని అన్నారు.. పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, గ్రౌండ్‌లో మెడికల్ టీమ్‌తో ఎమర్జెన్సీ సేవలు, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను గుర్తించి ఉత్తమ సేవా ప్రశంసా పత్రాల కోసం ప్రతిపాదనలు పంపాలని కోరారు.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మకమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియచేసే స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించాలని సూచించారు.. జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి
వరకు నిర్వహించే ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ప్రోటోకాల్ నిబంధనలను జిల్లా అధికారులు ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## హైదరాబాద్ కు మరో బయోటెక్నాలజీ కంపెనీ.. ఆమ్ జాన్ కంపెనీతో సీఎం రేవంత్ ఒప్పందం

- మొదటి పేజీ తరువాయి

ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించనున్నట్టు ప్రకటించింది. హైటెక్ సిటీలో ఈ సైట్ ఏర్పాటు కానుంది. సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆమ్జెన్ ఆర్ అండ్ డీ కేంద్రంలో డాక్టర్ డేవిడ్ రీస్ మరియు మిస్టర్ సోమ్ చటోపాధ్యాయతో ఇవాళ సమావేశమయ్యారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టాలన్న సీఎం, మంత్రి అభ్యర్థనకు కంపెనీ ప్రతినిధులు అంగీకారం తెలిపారు. మెడిసిన్, లైఫ్ సైన్సెస్, డేటా సైన్సెస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో ప్రపంచ స్థాయి కేంద్రాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

ఈ సంస్థ ఏర్పాటైతే 3 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఆమ్జెన్ 40 ఏండ్ల నుంచి బయోటెక్నాలజీ రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. ఇండియాలో ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆమ్జెన్ హైదరాబాద్ లో ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించడం శుభసూచికమన్నారు. నగరం ఆవిష్కరణలు, సాంకేతికతకు కేంద్రంగా ఉందని తెలిపారు.. రోగులకు సేవ చేయాలనే అంజెన్ మిషన్ ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.

# నిజామాబాద్ రెవెన్యూ అధికారి ఇంట్లో.. గుట్టలుగా నోట్ల కట్టలు ఇలా






**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్టం మొత్తం షాక్ అయ్యింది. ఓ మున్సిపల్ ఆఫీసులో పని చేసే సూపరింటెండ్ ఇంట్లో నోట్ల కట్టలు గుట్టలు గుట్టలుగా బయటపడటం సంచలనంగా మారింది. ఏకంగా 7 కోట్ల రూపాయల వరకు అవినీతి సొమ్ము బయటపడటం చర్చనీయాంశం అయ్యింది. పూర్తి వివరాల్లోకి వెళితే..నిజామాబాద్ మున్సిపల్ ఆఫీసులో సూపరింటెండెంట్ గా పని చేస్తున్నారు దాసరి నరేందర్. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు సమాచారం రావటంతో.. ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. 2024, ఆగస్ట్ 9వ తేదీ రోజంతా సోదాలు చేయగా.. ఏసీబీ అధికారులే షాక్ అయ్యే ఆస్తులు బయటపడ్డాయి. దాసరి నరేందర్ ఇంట్లో.. అతని బంధువుల ఇళ్లల్లో ఏకంగా 2 కోట్ల 93 లక్షల 81 వేల రూపాయల డబ్బు బయటపడింది. డబ్బును కట్టలు కట్టి.. గుట్టలుగా పెట్టాడు నరేందర్. ఈ నోట్ల కట్టలు చూసి షాక్ అయ్యారు ఏసీబీ అధికారులు. అంతేనా.. దాసరి నరేందర్ బ్యాంక్ ఖాతాలో.. అక్షరాల కోటి 10 లక్షల రూపాయలు ఉన్నాయి. ఇంట్లోనే బీరువాల్లో అర కిలో బంగారం, స్థిరాస్తులకు సంబంధించి 17 డాక్యుమెంట్లు బయటపడ్డాయి. ఇప్పటి వరకు జరిగిన సోదాల్లో.. దాసరి నరేందర్ దగ్గర దొరికిన మొత్తం ఆస్తులు అక్షరాల 7 కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఆదాయానికి మించి ఆస్తులు గుర్తించామని.. కేసు నమోదు చేశామని.. విచారణ కొనసాగుతుందని ఏసీబీ అధికారులు వెల్లడించారు. ఓ మున్సిపల్ ఆఫీసులో సూపరింటెండెంట్ గా పని చేసే ఓ ఉద్యోగి దగ్గర కోట్ల రూపాయలు.. అది కూడా నోట్ల కట్టలు దొరకటం.. ఆ ఫోటోలు వైరల్ కావటం విశేషం.

# నడిగడ్డ నాగుల ఎల్లమ్మ ఆలయం.. నూతన విగ్రహ ప్రతిష్ఠ..

## బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని ఎల్లమ్మ తల్లి ఆలయంలో ధ్వజస్తంభ మహోత్సవం..

## బౌరమ్మగుడి ఆలయ ధ్వజస్తంభం వార్షికోత్సవంలో ఎమ్మెల్యే వివేకానంద పూజలు..

## ఛకౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..





**దుండిగల్, పెన్ పవర్, ఆగష్టు 9:** బౌరంపేటలో పండుగ వాతావరణం నెలకొన్నది.. శ్రావణమాసం ఆరంభంలోనే ఎల్లమ్మ తల్లి ఆలయంలో నూతన విగ్రహ, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన, బౌరమ్మగుడిలో వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్‌లోని ఇందిరమ్మ కాలనీలో శ్రీ నడిగడ్డ నాగుల ఎల్లమ్మ నూతన విగ్రహా ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవం వేడుకలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేశారు.. అనంతరం భౌరంపేట్‌లోని శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి (భౌరమ్మగుడి ) ఆలయంలో ధ్వజస్తంభ మొదటి వార్షికోత్సవంలోనూ ఎమ్మెల్యే వివేకానంద పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. బౌరమ్మగుడిలో ధ్వజస్తంభం వార్షికోత్సవ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేను ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని నడిగడ్డ నాగుల ఎల్లమ్మతల్లి, బౌరంపేటలోని శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి గ్రామ ప్రజలను, నియోజకవర్గం ప్రజలను చల్లగా చూస్తారని అన్నారు..

ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ఒగ్గు కథకు అంతర్జాతీయు కీర్తిని ఆర్జించి పెట్టిన జానపద వైతాళికుడు మిద్దె రాములు

## నేడు ఒగ్గు కథ పితామహుడు మిద్దె రాములు జయంతి

నాగేశ్వర రావు (నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు

ఒగ్గు కథ అంటే మిద్దె రాములు.. మిద్దె రాములు అంటేనే ఒగ్గు కథ. ఆయున గజ్జె కట్టి ఆడితే యూవత్ తెలంగాణ ఉర్రూతలూగింది. ఆ పల్లెపదాల పాటగాడి గొంతు గట్లమీదుగా సాగి పంట పొలాలను స్పృశించేది. తంగేడు పూలు తలలూపుతూ స్వాగతం పలికితే... పల్లెలు, తండాలు పరవశించిపోయేవి. ఒగ్గుకథ మూలవాసంగా నిలిచిన 'మిద్దె' నేటితరం కళాకారులకు చరిత్రగా మిగిలారు. అక్షరజ్ఞానం లేకున్నా.. ఆశుకవిగా ఆయన తరతరాలకు చెరగని సాంస్కృతిక సంపదగా నిలిచిపోయారు. గ్రామీణ ఒగ్గు కథకు అంతర్జాతీయు కీర్తిని ఆర్జిం చి పెట్టిన జానపద వైతాళికుడు ఆయున. బాల్యం నుంచే పాట...రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం హన్మాజీపేటకు చెందిన మిద్దె రాములు గొల్ల-కుర్మ కులస్తుడు కాకపోయినా ఒగ్గుకథకు అంకితమయ్యారు. ఒగ్గుకథకు పితామహుడిగా మన్ననలు పొందారు. నేటితరం కళాకారులకు స్ఫూర్తిగా నిలిచారు. 1942లో ఆగస్టు 10న రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం హన్మాజిపేట గ్రామంలో జన్మించిన మిద్దె రాములు ఐదుగురు సోదరుల్లో చిన్నవాడు. చిన్ననాటి నుంచే ఒగ్గుకథపై మమకారం పెంచుకున్న మిద్దెరాములు స్వయంకృషితో ఒగ్గుకథను ఆకళింపు చేసుకున్నారు. ప్రదర్శనలు ఇవ్వటం మొదలుపెట్టారు. గీతకార్మిక కుటుంబంలో పుట్టిన రాములు ప్రపంచవ్యాప్తంగా ఒగ్గుకథ ప్రదర్శనలిచ్చి తన ప్రతిభను చాటుకున్నారు. 50 ఏండ్లుగా ఒగ్గుకథ ప్రయాణంతెలంగాణ వాడుకభాషలో 50 ఏండ్లుగా ఒకే బృందంతో డోలు, తాళం, జగ్గు, కంజర వాయిద్యాలు మోగింపజేస్తూ ఎల్లమ్మకథ, బాలనాగమ్మకథ, దేశింగురాజు కథ, సారంగధరకథ, గంగగౌరీ, ఐదు మల్లెపూల కథలను ఒగ్గుకథలుగా చెప్పారు మిద్దె రాములు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు



అర్థమయ్యే రీతిలో ఇక్కడి ప్రజల భాషతో సాగే ఈ కథల మధ్యలో జానపద గేయాల్ని ఆలపిస్తూ, హాస్య వ్యంగ్యోక్తులు వేస్తూ కథను రసవత్తంగా రక్తికట్టించడం రాములు అలవర్చుకున్న కళ. నిరక్షరాస్యుడైన రాములుకు తెలంగాణ భాష, పౌరాణిక గాథలపై మంచి పట్టుండేది. ప్రాచీన పురాణాలు, చారిత్రక గాథలే కాకుండా తన కథ ద్వారా సామాజిక చైతన్యాన్ని రేకెత్తించే విధంగా కథలు చెప్పడం మిద్దెరాములు ప్రత్యేకత. తెలంగాణ ఉద్యమం లో బోనం నృత్యంతో ఉర్రుతలూగించారు. అపురూపం బోనం నాట్యంతెలంగాణ సంస్కృతీ సంప్రదాయలకు నిలువెత్తు నిదర్శనం గ్రామదేవతలకు సమర్పించే బోనం. నెత్తిన బోనమెత్తుకుని వడివడిగా నడువగలడం నేర్పుతో కూడిన ఘట్టం. ఈ పక్రియను తన జానపద కళారూపంగా మలుచుకున్నారు మిద్దె రాములు. ఒగ్గుకథ శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేస్తూ ఆయన అలవోకగా బోనం ప్రదర్శన ఇచ్చేవారు. నెత్తిన ఎత్తిన బోనంపై నిలిపిన జ్యోతి ఆరకుండా బోనంతో సహా నేలపై పడుకుని రూపాయి ద

నాణాన్ని నోటితో తీసే ఘట్టం ప్రేక్షకులను తన్మయత్వానికి గురిచేసేది. అలాగే బోనం తలపైన పెట్టుకోని నృత్యం చేయడం, ఎగురుతూ పొర్లుదండాలు చేసే ఘటన చూస్తే ఒళ్లు జలదరిస్తుంది. హైదరాబాద్ భాగమతి మైదానంలో జరిగిన తెలంగాణ ఉద్యమ సభలో మిద్దెరాములు ఎత్తిన బోనం ధూంధాం వేదికను ఉర్రూతలూగించింది. ఉద్యమ కెరటమై నిలిచింది. 1990లో మారిషస్‌లో జరిగిన తెలుగు మహాసభల్లో ఆయన ఒగ్గుకథ వినిపించారు. 2010 నవంబర్ 25న ఆయన కన్నుమూశారు. ఒగ్గుకథ ఉన్నంతకాలం ఆయన పేరు ఉంటుందనడంలో సందేహం లేదు.

# ఆరోగ్య చట్టాల ఉల్లంఘన.. ఆసుపత్రికి తాళం..









- కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేస్తుండగా పేషెంట్ మృతి..
- డిఎంహెచ్ఓ టి.రఘునాథ్ స్వామి ఆధ్వర్యంలో ఆసుపత్రిని సందర్శించిన వైద్యాధికారులు..
- సిఈఏ చట్టం ఉల్లంఘన..రాఘవేంద్ర నగర్‌లోని శివ ఆసుపత్రిని వైద్యాధికారుల బృందం సీజ్..
- మేడ్చల్ జిల్లా నాచారం రాఘవేంద్రనగర్ కాలనీలోని శివ ఆసుపత్రిలో ఘటన..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 9:** సిఈఏ చట్టం ఉల్లంఘించి ఓ మహిళా పేషెంట్ ప్రాణం తీసిన ప్రైవేటు ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సీజ్ చేశారు.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాచారం రాఘవేంద్ర నగర్ కాలనీలోని శివ ఆసుపత్రికి బండి సంధ్య అనే మహిళ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిమిత్తం ఆసుపత్రిలో చేరింది.. ఆపరేషన్ చేస్తుండగా మృతిచెందిన ఘటనపై ఫిర్యాదుతో విచారణ చేపట్టిన వైద్యాధికారులు..! వైద్య ఆరోగ్య చట్టాలను ఉల్లంఘించారని నిర్ధారణకు వచ్చిన అధికారుల బృందం శుక్రవారం నాచారం రాఘవేంద్ర నగర్‌లోని శివ హాస్పిటల్‌ను సీజ్ చేశారు.. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేస్తుండగా బండి సంధ్య మృతి చెందింది.. ఫిర్యాదుపై విచారణ చేపట్టిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథ్ స్వామి తన బృందంతో కలిసి ప్రైవేట్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సీజ్ చేశారు.. ఆసుపత్రిలో పీడియాట్రిక్స్, సర్జరీ, అల్ట్రాసౌండ్ స్కానింగ్, 2డి ఎకో, ఎక్స్-రే, క్లినికల్ పాథాలజీ ల్యాబ్, మూత్రపిండ శస్త్రచికిత్సలు మరియు టీకా సేవలు వంటివి ప్రచారం చేస్తోందని, సిఈఏ చట్టం ప్రకారం ఇది తీవ్రంగా నియంత్రించబడిన ఉల్లంఘనలుగా రఘునాథ్ స్వామి పేర్కొన్నారు.. కార్యాచరణ లోపాలుగా గుర్తించి శివ హాస్పిటల్‌ను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.. ఆసుపత్రి సందర్శనలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథ్ స్వామితో పాటు డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సత్యవతి, కీసర డివిజన్ వైద్యాధికారి డాక్టర్ జి. వినోద్, , మల్లాపూర్ యుపిహెచ్ఇ సీఈఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెషనల్ యూనిసెస్ సెలూన్‌ని.. ప్రారంభించిన ఎమ్మెల్యే..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగస్టు 09:** కాప్రా సర్కిల్ పరిధిలోని ఏఎస్ రావు నగర్ డివిజన్ భారత్ పెట్రోల్ పంపు వద్ద క్రేసీస్టీ కృష్ణ మెట్రోపాలిస్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన 14వ బ్రాంచ్ హైర్ ఎఫైర్ ప్రొఫెషనల్ యూనిసెఫ్ సెలూన్ నీ ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరల్లో సేవలందించాలని దినదిన అభివృద్ధి చెంది మరిన్ని బ్రాంచీలు ఏర్పాటు చేయాలని సెలున్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు జే. ఎం .వాగ్మారే, రవి గోగి ,సంజయ్ గోగి,దత్తా వాఘ్మరే ,బాలాసాహెబ్ వాఘ్మరే, రాహుల్.

మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి సీనియర్ నాయకులు వెంకట హరి మురళి పంతులు రహీమ్ తదితరులు పాల్గొన్నారు.





# స్విచ్ టు బీఎస్ఎన్ఎల్..

## చప్రజలకు అందుబాటులో బిఎస్ఎన్ఎల్ సేవలు..చ

## చబిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల అవగాహన ర్యాలీచ




**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్ ,ఆగస్టు 9** అతి తక్కువ ధరలతో బిఎస్ఎన్ఎల్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని హైదరాబాద్ హెడ్ క్వార్టర్స్ ఏరియా-1 ఏజీఎం ఎ.బాలకృష్ణ పేర్కొన్నారు. బిఎస్ఎన్ఎల్ సేవలపై శుక్రవారం ఉద్యోగులు నిర్వహించిన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. టెలికాం రంగంలో ప్రైవేటు సంస్థల కంటే బిఎస్ఎన్ఎల్ మెరుగైన సేవలను అందజేస్తుందన్నారు. ప్రైవేట్ సంస్థలు ప్లాన్లరేట్లను భారీగా పెంచినప్పటికీ, బిఎస్ఎన్ఎల్ పాత రేట్లని కొనసాగిస్తుందన్నారు. ఇటీవల నెల రోజుల్లో 2.31 లక్షల మంది బిఎస్ఎన్ఎల్ సేవలను కొత్తగా పొందారని ఆయన వెల్లడించారు. దీంతో మొబైల్ సేవలతో పాటు ఫైబర్ నెట్వర్క్ లో బిఎస్ఎన్ఎల్ సేవలను మరింత విస్తృతపరిచామన్నారు. ఇక ఇంటింటికి ఫైబర్ నెట్వర్క్లో 20 ప్లాన్లతో ఇంటర్నెట్ సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆత్మ నిర్బంధ్ భారత్ లో భాగంగా బిఎస్ఎన్ఎల్ సరికొత్త పరిజ్ఞానంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు. ఈ సందర్భంగా ఈసీఐఎల్ లోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి రాధిక చౌరస్తా, ఏ.ఎస్.రావు నగర్ మీదుగా తిరిగి ఈసీఐఎల్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఏజీఎం ఏ ఎన్ వి ఏ ప్రభాకర్ రావు, ఎస్ డి ఈ శ్రీ కృష్ణ, బిఎస్ఎన్ఎల్ అధికారులు కే రాజేశ్వరరావు, చంద్రశేఖర్, రఘునందన్, సంతోష్ బాబు, రాకేష్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ సింహాల దినోత్సవం

నాగేశ్వర రావు (నగేష్ బూర్లి), సీనియర్ జర్నలిస్టు



సింహం ఎక్కువగా అటవీ ప్రాంతంలోని మైదానాలలో నివసిస్తుంది. వీటి పొడవు 5 – 8 అడుగులు, బరువు 150 – 250 కిలోల వరకు ఉంటుంది. మగ సింహం జూలును కలిగి ఉంటుంది. మంచిగా పెరిగిన మగసింహం బరువు 150 నుండి 259 కేజీల దాకా ఉంటుంది. సింహం యొక్క గర్జన 8 కి.మీ. దాకా వినబడుతుందట. సింహం తోక కి ఉన్న కుచ్చుల పైగల భాగంలో ఉన్న నల్ల చారలని బట్టి సింహం వయసుని లెక్కిస్తారు. సింహాలు చక్కగా ఈదగలవు.

పులికి సింహానికి దగ్గరి బంధుత్వం కూడా ఉంది. కాని, పులుల మాదిరిగా సింహాలు ఒంటరిగా ఉండవు. ఒక్కో సమూహంలో 5 నుంచి 16 దాకా కలిసి ఉంటూ జంతువులను వేటాడుతుంటాయి. సింహాలు రోజులో 20 గంటలు విశ్రాంతి తీసుకొంటూ... వాతావరణం బాగుందనుకున్నప్పుడు ఓ నాలుగు గంటలు... అది కూడా రాత్రులే ఎక్కువగా వేటాడుతుంటాయి. వీటి ఆహారం జింకలు, కంచర గాడిదలు, అడవి పందులు, అడవి దున్నలు. ఆడ సింహాలే ఎక్కువగా వేటాడుతుంటాయి. ఆసియా ఖండంలోని సింహాలు ఆఫ్రికా ఖండంలోని వాటితో పోల్చితే తక్కువ బరువు కలిగి ఉంటాయి. సింహాలకు వాటి పైనున్న చర్మాలని తొలగించితే గుర్తు పట్టడం కూడా కష్టమే. అందుకే వేటగాళ్ళు వాటి చర్మం కోసం, సర్కస్‌లలో ఆడించడానికి ఎక్కువగా వేటాడటం వల్ల అంతరించిపోతున్నాయని జంతు ప్రేమికుల అభిప్రాయం. ఇప్పుడు ఆఫ్రికా ఖండంలో ఎక్కువ సింహాలున్నాయి. భారతదేశంలో గుజరాత్ లోని గిర్ అభయారణ్యంలోనే ఇప్పుడు సింహాలు కనబడుతుంటాయి. కాని ఆసియా ఖండంలో అవి అంతరించే దశకు చేరుకున్నాయి.

# మంథనిలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

పుట్టలో పాలు పోసి తమ భక్తిని చాటుకున్న మహిళలు



**మంథని, పెన్‌పవర్ ఆగస్టు 09:** నాగుల పంచమి వేడుకలను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో మంథని పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేటలోని శ్రీ నాగులమ్మ ఆలయం తో పాటు, పట్టణంలోని పెంజేరుకట్ట వీధిలోని పురాతన శ్రీనాగమయ్య పుట్ట వద్ద భక్తులు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. భక్తులు ఇతర దేవాలయాలను సైతం దర్శించుకున్నారు. గాజులపల్లిలోని శ్రీ సంతాన నాగేంద్రస్వామి ఆలయంతో పాటు పలు గ్రామాల్లోని పుట్టల వద్ద పూలు, పండ్లతో భక్తులు పూజలు నిర్వహించారు. సంతాన నాగేంద్రస్వామిగా మంథని ప్రాంతంలో పేరుగాంచిన శ్రీ సంతానం నాగేంద్ర స్వామి ఆలయంలో గ్రామస్తులతో పాటు ఇతర గ్రామాల నుంచి పెద్దఎత్తున వచ్చిన భక్తులు, పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున ఆలయానికి భక్తులు తరలిరావడంతో ఆలయ ఆవరణ సందడిగా మారింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు. మంథని బోయినిపేటలోని శ్రీ నాగులమ్మ ఆలయంలో మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తెలంగాణ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల

**పదవ తరగతి, ఇంటర్లో చేరేందుకు చివరి తేదీ సెప్టెంబర్ 10**

**విద్యార్థులు, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోండి**

**మంథని, పెన్‌పవర్ ఆగస్టు 09:**తెలంగాణ ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెలంగాణ ఓపెన్ స్కూల్ విధానంలో టెన్త్ మరియు ఇంటర్ చదవడానికి 2024–25 విద్యాసంవత్సరం కి గాను గురువారం నుండి అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, అసిస్టెంట్ కోఆర్డినేటర్ దొంతుల కుమార్ లు శుక్రవారం తెలిపారు.బడి మధ్యలో మానివేసిన వారికి మరియు 10వ తరగతి ఫెయిల్ ఐన 14 సంవత్సరాలు నిండిన వారికి పదవ తరగతి చదువుకునే అవకాశము ఉంటుంది. 15 సంవత్సరాలు నుండి పదవ తరగతి పూర్తి అయిన వారందరూ మరియు ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన వారికి ఇంటర్మీడియట్ కోర్సు చదువుకునే అవకాశం ఉంటుంది. మహిళలకు పలు వృత్తి వ్యాపార రంగాలలో ఉన్న వారికి ఉద్యోగులకు ప్రజాప్రతినిధులకు వివిధ సంఘ సభ్యులకు మరియు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఇది ఒక సదా అవకాశము ఉంటుంది .సెలవు దినాలలో మాత్రమే తరగతులు నిర్వహించబడతాయి. ఇందుకుగాను ఈ నెల 8వ తేదీ నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు అడ్మిషన్లు చేసుకోవడానికి అవకాశం కలదు. మరిన్ని వివరాలకు స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత 9290571599, అసిస్టెంట్ కోఆర్డినేటర్ దొంతుల కుమార్ రని 9959526990 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

## పెన్షన్ నగదు కోసం కన్న తల్లి హత్య



**మెదక్, పెన్‌పవర్ ఆగస్టు 09:** మద్యానికి బానిసై కన్నతల్లిని హత్య చేసిన సంఘటన మెదక్ జిల్లా నిజాంపేటలో జరిగింది. మద్యానికి బానిసైన కొడుకు రామచంద్రం అర్ధరాత్రి తల్లి దుర్గవ్వతో పెన్షన్ డబ్బులు ఇవ్వాలని గొడవపడ్డాడు. తన దగ్గర డబ్బులు లేవని తల్లి ఎంత చెప్పినా మాట వినలేదు కొడుకు. నిన్ను చంపేస్తానని తల్లి గొంతు నులిమాడు. అనంతరం చున్నీతో ఉరివేసి హత్య చేశాడు. నిందితున్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.


## నిరు పేద కుటుంబానికి చేయూత

మట్టెలు అందించిన మెండే రాజేశ్వరి,రాజయ్య దంపతులు



**మంథని, పెన్‌పవర్ ఆగస్టు 09:** మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన నిరు పేద కుటుంబానికి చెందిన బోసెల్లి శంకరమ్మ–(కీర్తిశేషులు.ముత్తయ్య )ల కుమార్తె స్నేహ వివాహ కార్యక్రమం సందర్భంగా అదే గ్రామానికి చెందిన మెండే రాజేశ్వరి, రాజయ్య దంపతులు శుక్రవారం నూతన వధువు స్నేహను ఆశీర్వదించి మట్టెలు అందజేశారు.మీ కుటుంబానికి అండగా ఉంటానని తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని మెండే దంపతులు వారికి భరోసానిచ్చారు. నిరుపేద కుటుంబానికి తమకు తోచిన విధంగా మట్టెలు అందించి చేయూతనిచ్చిన మెండ రాజయ్య దంపతులను పలువురు అభినందించారు.

## స్కోడా కారు పల్టీఇద్దరికి గాయాలు




**రంగారెడ్డి, పెన్‌పవర్ ఆగస్టు 09:** హయత్ నగర్ లక్ష్మారెడ్డి పాలెం వద్ద జాతీయ రహదారిపై స్కోడా కార్ పల్టీలు కొట్టడంతో కారులో ఉన్న నలుగురిలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరూ స్వల్ప గాయలతో బయటపడ్డారు.హైదరాబాద్ కే బి హెచ్ పి నుండి ఆంధ్రప్రదేశ్ చిలకలూరిపే టకు వెళుతుండగా హయత్ నగర్ లక్ష్మ రెడ్డి పాలెం వద్ద జాతీయ రహదారి పనులు జరుగుతుండగా ఫ్లైఓవర్ నిర్మాణం కోసం తీసిన గుంత వద్ద కారు పల్టీ కొట్టింది.జాతీయ రహదారి పనుల వద్ద ఎలాంటి సైన్ బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో ఇది రెండవ ఘటన జరిగింది. రోడ్డు మరియు ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేస్తుండగా అక్కడ ఎటువంటి సైన్ బోర్డ్స్ లేకపోవడంతో కారు అదుపు తప్పు పల్టీ కొట్టిందని బాధితులు తెలిపారు.పనులు జరిగే దగ్గర ఎటువంటి సైన్ బోర్డ్స్ పెట్టని కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని తాము కూడా కాంట్రాక్టర్ పై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బాధితులు తెలిపారు.

## 271 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,

షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**సంగారెడ్డి, పెన్‌పవర్ ఆగస్టు 09:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో...పటాన్చెరు మండలం, పటాన్చెరు డివిజన్, రామచంద్రాపురం మండలాలకు చెందిన 271 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 2 కోట్ల 71 లక్షల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.నిరుపేద ప్రజలకు ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తూ అండగా నిలుస్తుందని ఎంఎల్ఏ తెలిపారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఎమ్మార్వోలు రంగారావు, సంగ్రాం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# త్వరలో అంగన్వాడీల్లో ప్లే స్కూల్స్ ప్రారంభం

**మంత్రి సీతక్క**

**హైదరాబాద్, పెన్‌పవర్ ఆగష్టు9:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 13 నుంచి మంత్రి సీతక్క జిల్లాల పర్యటన చేయనున్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా రోజుకో జిల్లాలో కలెక్టర్లు, తన శాఖల ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించనున్నట్లు మీడియాతో ఇష్టాగోష్ఠిలో తెలిపారు. సీఎం రేవంత్ విదేశీ పర్య టన నుంచి వచ్చాక అంగన్ వాడీల్లో ప్లే స్కూల్స్ను అధికారికంగా ప్రారంభిస్తా మన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్ను కార్పొ రేట్ సంస్థలు గ్రామాల్లో ఉప యోగించేందుకు సానుకూ లంగా ఉన్నాయన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం నిరంతరం జరగాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ఆదర్శంగా నిలవాలి**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన కలెక్టర్, ఎమ్మెల్యే**



**జయశంకర్ భూపాలపల్లి, పెన్ పవర్ ఆగష్టు 09:** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిరంతరం జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18, 19 వార్డుల ప్రధాన కూడలిలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమన్ని అధికారులు, ప్రజల సహకారంతో జిల్లాలో విజయవంతంగా అమలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఐదు రోజులే కాకుండా నిరంతరం జరగాలని సూచించారు. ప్రజలు ఇండ్ల పరిసరాలు, గ్రామాలు, మున్సిపాలిటీలో ప్రతి ఇంటిలో మొక్కలు నాటి సంరక్షిస్తే పచ్చదనం ఏర్పడి మంచి వాతావరణం నెలకొంటుందని కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... ప్రతి ఇంటిలో కచ్చితంగా మొక్కలు నాటి చిన్నపిల్లల మాదిరి చెట్లను కాపాడితే అవి తిరిగి మనల్ని కాపాడతాయని అన్నారు. వానాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలని ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనం పెంచి ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో సమీక్షా సమావేశం

**రామగుండం, పెన్‌పవర్ ఆగష్టు9:** కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు నేరస్థులు శిక్షల నుండి తప్పించుకో కుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్షలు పడుటకు కృషి చేయాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐజి, అన్నారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిదిలోని పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో కమీషనరేట్ లో సిపి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. కోర్టు కానిస్టేబుల్ కోర్టు కేలండర్ తయారు చేసుకోవాలని, నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలన్నారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపర్చాలని సూచించారు. పెండింగ్, పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని, నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. కోర్ట్, వారెంట్స్ , సమన్స్, వర్టికల్స్ గురించి పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న కోర్ట్ కానిస్టేబుల్ అధికారులు తమ విధిలో భాగంగా ఎప్పటికప్పుడు ఎన్.బి.డబ్ల్యూ. నాన్ బేలబుల్ వారెంటులను, క్రమం తప్పకుండా అమలు పరిచి నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషిచేయాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, నేర రహిత సమాజముగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్షపడే విధంగా కోర్టు డ్యూటీ పోలీసు సిబ్బంది శ్రమించాలని, ఇందుకోసం ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు కానిస్టేబుల్ ప్రత్యేక శ్రద్ధ, బాధ్యత తీసుకోవాలని సూచించారు. కోర్టు నందు ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలని కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టు నందు డిపాజిట్ చేయాలి. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలని, నేరస్తులకు వారంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని, కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం



ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కోర్ట్ క్యాలెండర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని మరియు కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని, కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్, సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్, లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు. కోర్టు నందు ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినచో పెండింగ్ లేకుండా వుంటుందని తెలిపారు. భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, భాదితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని సూచించారు.

అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరి ఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్,స్‌ఎపెషల్‌ఆ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు , ఎసిపి ప్రతాప్,సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి ,పెద్దపల్లి,మంచిర్యాల జోన్ ల కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది లాంటిది

- ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేసిన దుద్దిల్ల శ్రీనుబాబు



**మంథని, పెన్ పవర్ ఆగష్టు 09:**కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది లాంటిదని,దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందటానికి ప్రధాన కారణం యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేస్తున్న కృషి కారణమని కాంగ్రెస్ పార్టీ యువ నేత, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీనుబాబు అన్నారు శుక్రవారం పట్టణములో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేశారు. కేక్ కట్ చేసి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు శ్రీను బాబు యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మే 30వ తేదీన మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను శ్రీను బాబు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన ప్రతి ఒక్కరు క్రమశిక్షణ కల్గిన నాయకునిగా ఉంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.గత పది సంవత్సరాలు పార్టీ అధికారం లేనప్పుడు పార్టీ అభ్యున్నతి కోసం యూత్ కాంగ్రెస్ నాయకులు చాలా కష్ట పడ్డారని గుర్తి చేశారు. ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలోని మహా లక్ష్మి ఆలయంలో దుద్దిల్ల శ్రీను బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మహాలక్ష్మి దేవిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జెమినీ గౌడ్, ఆర్ల నాగరాజు, బండ కిషోర్ రెడ్డి, బర్ల శీను, యూసఫ్ లల్లు, సాదలశ్రీకాంత్, తాటి శ్రీధర్, పోరండ్ల రంజిత్, దాడి క్రాంతి, ఎరుకల సురేష్, మంథని మున్సిపల్ చైర్మన్ పెండు రామా సురేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయిలి ప్రసాద్, పోలు శివ, ఓడ్నాల శ్రీనివాస్, పేరవేణ లింగయ్య యాదవ్, మంతెన సత్యం, ఆరెల్లి కిరణ్ గౌడ్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో సౌకర్యాలు కల్పనకు ప్రతిపాదనలు అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి, పెన్ పవర్ ఆగస్టు 09:** గురుకుల, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయపు మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సిపిఓ, ఎస్సి సంక్షేమ, గురుకుల , బిసి, మైనార్టీ, జ్యోతి బా పూలే, విద్యా, పంచాయితి రాజ్, విద్యుత్,మిషన్ భగీరథ, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ శాఖల వసతి గృహల్లో సౌకర్యాలు కల్పనకు మండల ప్రత్యేక అధికారులు, ఆయా శాఖల సంక్షేమ అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ప్రిన్సిపాల్స్ ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. గోడలు తడవడం విద్యుత్ ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, విద్యుత్ అధికారులు తనిఖీ నిర్వహించి విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. బుధవారం నిర్వహించిన సంక్షేమ అధికారులు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్,





విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పలు సమస్యలు తన దృష్టికి తెచ్చారని తెలిపారు. లో ఓల్టేజి విద్యుత్ సమస్య పరిష్కారానికి టు ఫేజ్ సరఫరా ఉన్న వసతి గృహాలకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలన్నారు.. మిషన్ భగీరథ ద్వారా ప్రతి గురుకుల, సంక్షేమ పాఠశాలలకు మంచినీరు సరఫరా చేయాలని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా ఆర్. ఓ ప్లాంట్ లను ఏర్పాటు చేయాలని, సోలార్ వాటర్ హీటర్లు, సోలార్ సిస్టమ్, గురుకుల పాఠశాలలో ప్రహరీ గోడ, భవనలాలులో లికేజీలు, కిచెన్ షెడ్, ఫెన్సింగ్, గేట్లు, ఏర్పాటుకు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.సంక్షేమ హాస్టల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కిటికీలు, తలుపులు, మరుగుదొడ్ల మరమ్మత్తులకు, నూతన నిర్మాణాలకు ప్రతిపాదనలు అందజేయాలని ఆదేశించారు. ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్న హాస్టళ్లకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత యజమానులదేనని యజమానుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ శామ్యూల్, ఎస్సి, బిసి సంక్షేమ అధికారులు సునీత, శైలజ, పంచాయతి రాజ్ ఈ ఈ దిలీప్, డీఈఓ రాజేందర్, ఎస్సి జిల్లా సమన్వయ అధికారి భిక్షపతి, విద్యుత్ డి ఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణకోటికి మొక్కలే జీవనాధారం

- డి ఆర్ డి ఓ కిషన్
- మొక్కల పెంపకం ప్రతి పౌరుని బాధ్యత.
- వృక్ష సంపద వెలకట్టలేని ఆస్తి
- పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు ప్రజాప్రతినిధులు



**తాండూర్, పెన్ పవర్ ఆగస్టు 09:**ప్రాణకోటికి మొక్కలే జీవనాధారం గనుక ప్రాణవాయువుల నిచ్చే మొక్కలను పెంచుకుందామని డిఆర్డిఓ కిషన్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండల్ లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిఆర్డీఓ అనంతరం వారు మాట్లాడుతూ గతంలో పెద్ద పెద్ద వృక్షాలు ఉండేవి, చల్లని నీడను ఇచ్చే చెట్లు ఇప్పుడు కనిపించటం లేదన్నారు. భవిష్యత్తు ముందు తరాలకు మంచి జరగాలి అంటే ఇప్పుడు నుండే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అశోక చక్రవర్తి భవిష్యత్తు గురించి ఆలోచించి మొక్కలు నాటారన్నారు. అవే మొక్కలు రోడ్లకు ఇరువైపులా ఉన్నాయన్నారు. డిపార్ట్మెంట్ కాక ఇళ్ళలో కూడా మొక్కలు నాటే బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. గతంలో పందిర్లకు తీగలు మొక్కలు ఉండేవి?ఇప్పుడు చూద్దామన్న కనిపించటం లేదన్నారు.వాడ ఊరు బాగుండాలని లక్ష్యంతో అందరు మొక్కలు నాటాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామన్నారు. ఊర్లలో కోతుల బెడద చాలా ఉందని తెలిపారు. అడవిలో దొరికే ఫలాలను కొతులకు అందేలా చూడాలని తెలిపారు.కాలుష్యం నివారణ చెయ్యాలన్న మొక్కలను పెంచటమే ఒకే ఒక్క మార్గమని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కను నాటటమే లక్ష్యంగా భావించి మొక్కలు నాటి లక్ష్యన్ని చెరుకోవాలని తెలిపారు.మనిషి మనుగడ కలగాలి అంటే చెట్లను పెంచాలన్నారు. గతంలో పెద్దలు 100 సంవత్సరాలు బతికారు అంటే చెట్లే కారణం అన్నారు. ప్రతి నిత్యం మనిషి జీవితంలో చెట్లతో అవసరం ఉంటుందన్నారు. జ్ఞానం పెంపోదించుకోవాలన్న పచ్చని చెట్ల కిందకు వెళితే ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. చెట్లను నరకటం మహాపాపం అన్నారు. చెట్లను పెంచాలనే ఉద్దేశ్యంతో అవగాహన కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. ఒక్కొక్క వ్యక్తి ఐదు నుండి పది మొక్కలు పెంచితే వన మహోత్సవ కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. అంతకుముందు అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సుమారు 300 వరకు మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్,ఎంపీవో అనిల్ కుమార్,ఆర్ఐ అంజన్ కుమార్, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ సుమన చైతన్య, ఏపీఎం పుమానాయక్, ఏపీవోనందకుమార్,పంచాయితీ కార్యదర్శి దివాకర్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్,మాజీ జెడ్పిటిసి సాలిగామబానయ్య,తాండూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి ఈసా,మాజీ ఎంపీటీసీలు సిరంగి శంకర్,సూరంరవీందర్,మసాడి శ్రీదేవి,మాజీ కోఆప్షన్ రెహమత్ ఖాన్, తాండూర్ మండల్ ప్రజా ప్రతినిధులు గట్టు మురళీధర్,మహేందర్ రావు, దత్తాత్రేయ రావు,ఎల్క రామ చందర్,శంకర్ గౌడ్,మహమ్మద్ అబ్బాస్,మాస వెంకట్ స్వామి,పేర్క రాజన్న,రమేష్ సాగర్,జావిద్,గౌస్,యువ నాయకులు చింటూ,అనిల్ కుమార్,నవీన్,ప్రవీణ్,విక్కీ,విష్ణు,శివకుమార్,పాఠశాల సిబ్బంది,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా యాపిల్ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ..



**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 09:**అమెరికా కాలిఫోర్నియా లోని కుపెర్టినోలోని ఆపిల్ కార్పొరేట్ ప్రధాన కార్యాల యమైన ఆపిల్ పార్క్ను సందర్శించడం చాలా ఆనందంగా ఉందన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. 175 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ క్యాంపస్ అనేక రంగాల్లో ప్రముఖ పెట్టుబ డులకు గమ్యస్థానంగా ఉందని హైదరాబాద్ మరియు తెలంగాణకు బలమైన పిచ్ని రూపొం దించడానికి అనువైన ప్రదేశమని అన్నారు. సీఎం. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీనియర్ అధికారులతో సహా తన అధికారుల బృందం, కొత్త ఎలక్ట్రానిక్స్ పార్క్, స్కిల్స్ యూని వర్సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సిటీ, ఫ్యూచర్ సిటీ, పబ్లిక్ పాలసీ మరి యు ఆపిల్ను చూసే అవకాశం కలిగిందన్నారు. ఆపిల్ ప్రతినిధులు, సీనియర్ ఎగ్జిక్యూటివ్లు ఇతర కార్యక్రమాలను హైలైట్ చేశారని చెప్పారు. ఈ సందర్భంగా అత్యంత ప్రోత్సాహకరమైన, స్నేహ పూర్వక చర్చలు జరిగా యని, హైదరాబాద్ మరియు తెలంగాణకు అనేక సానుకూల ఫలితాలకు ఈ చర్చలు దారితీస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు రేవంత్ రెడ్డి.

# బస్సు ఆపలేదని కండక్టర్పైకి పాము విసిరిన వృద్ధురాలు





**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 09:** చెయ్యెత్తినా ఆర్టీసీ బస్సును ఆపలేదని ఓ వృద్ధురాలు నానాహంగామా చేసింది. అధిక మోతాదులో మద్యం సేవించి, మత్తులో తూగు తూ ఖాళీ బీరు సీసాతో బస్సు అద్దం పగలగొట్టింది. తన వెంట తీసుకొచ్చిన పామును బస్సు కండక్టర్కి విసిరింది.ఈ షాకింగ్ హైదరాబాద్ విద్యానగర్లో ప్రధాన రహదారిపై గురువారం సాయంత్రం చోటు చేసు కుంది. సీఐ జగదీశ్వర్రావు తెలిపిన వివరాల ప్రకారం. హైదరాబాద్లోని నగరం లోని దమ్మాయిగూడకు చెందిన బేగం అలియాస్ ఫాతిమా బీబీ అలియాస్ ఆసీం (65) గురువారం సాయంత్రం విద్యానగర్ చౌరస్తాలో దిల్సుఖ్నగర్ డిపోకు చెందిన 107 ఎ/ఒ నంబర్ బస్సును ఆపేందుకు చెయ్యెత్తింది. అదే సమ యంలో బస్సు సికింద్రాబాద్ నుంచి ఎల్బీనగర్ వైపునకు వెళ్తోంది. విద్యానగర్ బస్టాఫ్ తర్వాత సిగ్నల్ ఫ్రీ లెఫ్ట్ వద్ద బస్సు తిరుగుతున్నప్పుడు సదరు మహిళ బస్సు ఆపేందుకు ప్రయత్నించింది. అయితే అది మూలమలుపు కావటం, రద్దీగా ఉన్న కారణంగా డ్రైవర్ అక్కడ బస్సు ఆపలేదు. దీంతో ఆగ్రహించిన ఆ వృద్ధురాలు తన వద్ద ఉన్న ఖాళీ బీరు సీసాను బస్సు పైకి విసిరింది. దీంతో బస్సు వెనుక అద్దం పగిలి పోయిం ది. గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును ఆపాగా,అదే బస్సులో విధులు నిర్వ హిస్తోన్న మహిళా కండక్టర్ స్వప్న కిందకు దిగి ఆమెను పారిపోకుండా గట్టిగా పట్టుకుంది. తప్పించుకోవడానికి ఆమె ప్రయత్నించినా సాధ్యపడ లేదు. దీంతో బేగం తన వద్ద ఉన్న సంచిలో పాము ఉందంటూ కండక్టర్ను బెదిరించింది. అయినా కండక్టర్ బెదరక పోవడంతో.. సంచిలో ఉన్న నాలుగు అడుగుల పొడవున్న పామును జెర్రిపోతు బయటికి తీసి కండక్టర్పైకి విసిరింది.అది స్వప్న ఒంటిమీద పడి నేలపైకి జారిపోయింది. సదరు మహిళ ఊహించని చర్యకు ప్రయాణికులు, స్థానికులు భయంతో పరుగులు తీశారు. నల్లకుంట పీఎస్లో ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని బేగంను అదు పులోకి తీసుకున్నారు. పాము కోసం వెతికినా దొరకలేదు. ఆమె మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు

## మునిసిపల్ రెవెన్యూ అధికారి ఇంటిపై ఏసీబీ దాడి

**నిజామాబాద్, పెన్ పవర్ ఆగష్టు09:** మున్సిపల్ కార్పోరేషన్ రెవెన్యూ ఆఫీసర్ నరేందర్ ఇంటిపై ఎసిబి దాడులు జరిపింది. ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు ఆరోపణలు రావడంతో సోదాలు జరిగాయి. విలువైన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

## అడవుల పెంపుకు కృషి చేయాలి...

**ఎమ్మెల్యే కోరం కనకయ్య...**

**భద్రాద్రి, పెన్ పవర్ ఆగష్టు09:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో అటవీశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు మునిసిపల్ ఛైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, డిఎస్పీ చంద్రబాను, ఎఫ్ డి ఓ వెంకన్న, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు... ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన ద్విచక్ర వాహన ర్యాలీలో ప్రజాప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు... అనంతరం ఇల్లందు నేచర్ పార్క్ కోరగుట్ట ప్రాంతంలో ఎమ్మెల్యే మున్సిపల్ ఛైర్మన్ అధికారులు మొక్కలను నాటారు.. అనంతరం ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ... వనాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఒకనాడు పచ్చని అడవులతో స్వచ్ఛమైన గాలి లభించే పరిస్థితి ఉందని నేడు అడవులు తగ్గి ఆక్సిజన్ కొనుక్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## రిలియన్స్ పేరిట మోసం

**భద్రాద్రి కొత్తగూడెం, పెన్ పవర్ ఆగష్టు09:** ఇల్లందు పట్టణం రెండవ వార్డ్ కు చెందిన విశ్రాంత సింగరేణి ఉద్యోగి కందగట్ల బిక్షపతి కి రిలయన్స్ లోన్ పేరిట తన ఫోన్కు ఓ లింకు వచ్చింది. ఆ లింకును నొక్కిన తర్వాత రిలయన్స్ కంపెనీ ప్రతినిధులమని , మీ సిబిల్ స్కోర్ లోనుకు సరిపోయేంత లేదని చెప్పడంతో, మూడు దఫాలుగా వారు పంపించిన క్యూఆర్ కోడ్ కు ఫోన్ పే ద్వారా బిక్షపతి రూ.36,500 పంపించాడు. ఇంకా 18 వేల రూపాయలు పంపిస్తే పది నిమిషాలలో 3 లక్షల రూపాయల లోను మీ ఎకౌంట్లో జమ అవుతాయని మళ్లీ రిలయన్స్ లోన్ పేరిట ఫోన్ రావడంతో.. మోసపోయానని గ్రహించిన బిక్షపతి1930 కి కాల్ చేయగా వారి సూచన మేరకు, గురువారం రాత్రి ఇల్లందు సైబర్ క్రైమ్ పోలీసులకు బాధితుడు బిక్షపతి ఫిర్యాదు చేశాడు..

## రైతు ఆత్మహత్య

**నిజామాబాద్, పెన్ పవర్ ఆగష్టు09:** జక్రాన్ పల్లి మండలం ఆర్గుల్ లో రైతు ఆత్మహత్య కలకలం రేపింది. అప్పుల బాధ తో కుంట రాజేష్ అనే రైతు ఉరి వేసుకున్నాడు. అప్పులు ఇచ్చిన వారు వేధిస్తున్నారంటూ ఆత్మహత్య కు ముందు వాయిస్ మెసేజ్ పంపాడు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు..

**మణుగూరు, పెన్ పవర్ ఆగష్టు09:** ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను మణుగూరు డివిజన్ వ్యాప్తంగా ఆదివాసి జేఏసీ,కుల సంఘాలు ఘనంగా జరుపుకున్నారు. మణుగూరులోని హనుమాన్ టెంపుల్ నుండి ఆదివాసీ జేఏసీ సంఘాలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లోని కొమరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా డోలు వాయిద్యాలు కొమ్ము నృత్యాలు ఆకట్టుకున్నాయి. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గిరిజన కొమ్ము నృత్యాలో పాల్గొని ఉత్తేజపరిచారు.

# వన మహోత్సవ మొక్కల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 147 హెక్టార్లలో సింగరేణి ఆర్జి 3 ద్వారా మొక్కలు పెంపకం
- రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని సింగరేణి ఆర్జి 3 లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**కమాన్ పూర్, పెన్‌పవర్ ఆగష్టు 09:** వన మహోత్సవం క్రింద నాటే మొక్కల సంరక్షణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని సింగరేణి ఆర్జి 3 పరిధిలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఆర్జి 3 బొగ్గు బ్లాక్ పరిధిలో నర్సరీని కలెక్టర్ సందర్శించి మొక్కల పెంపకం విధానాన్ని తనిఖీ చేశారు. వన మహోత్సవం కార్యక్రమం కింద చేపట్టిన మొక్కల పెంపకం లక్ష్యాలు, వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం కింద ప్రస్తుతం సంవత్సరంలో సింగరేణి ఆర్జీ 3 పరిధిలో 147.6 హెక్టార్లలో మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దీనికి అనుగుణంగా ఓబి వద్ద 23 హెక్టార్లు , బ్లాక్ ప్లాంటేషన్ కింద 121.6 హెక్టార్లు, అవెంజర్ ప్లాంటేషన్ కింద 3 కిలోమీటర్ల మేర మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించి ఇప్పటి వరకు 70 వేల 480 మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యం మేర మొక్కలు నాటి వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి పరిధిలో గ్రీనరీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని, పచ్చదనం పెంపొందించడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని, దీనిపై మరింత ఫోకస్ తో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్జీ 3 పరిధిలో ఇప్పటివరకు 616 హెక్టార్ల స్థలంలో దాదాపు 10 లక్షల పైగా మొక్కలు నాటడం జరిగిందని, వీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి నర్సరీ ద్వారా అవసరమైన మొక్కలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అనంతరం రత్నాపూర్ గ్రామంలోని ఓపెన్ కాస్టింగ్ వద్ద మొక్కలు నాటేందుకు గుర్తించిన స్థలంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సింగరేణి అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, సింగరేణి ఆర్ జి 3 జనరల్ మేనేజర్ సుధాకర్ రావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యం

**ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించగలం**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




**రాజన్న సిరిసిల్ల, పెన్‌పవర్ ఆగష్టు 09:** స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలి. శుక్రవారం రోజున సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ సందర్శించి స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్టేషన్ లో పకడ్బందీగా 5ఎస్ అమలు చేయాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటుగా పకడ్బందీగా 5ఎస్ అమలు చేయడం జరుగుతుందని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఎలాంటి రోగాల బారిన పడకుండా ప్రజాలకు సమర్ధవంతమైన సేవలు అందించగలం అని పోలీస్ అధికారులకు, సిబ్బంది పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా చెట్లను నాడాలని సూచించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, నమోదు అవుతున్న కేసుల వివరాలు, నమోదైన పలు కేసులు రికార్డ్ లు, స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,
పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, ఎస్.ఐ లు శ్రీనివాస్,సిబ్బంది ఉన్నారు.

# వైరా లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన

**పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన**

**ఖమ్మం, పెన్‌పవర్ ఆగష్టు 09:** వైరా మున్సిపాలిటీలో అమృత్ 2.0 పథకంలో భాగంగా మంచినీటి సరఫరా పథకానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేసారు. వైరా పట్టణంలోని మున్సిపల్ అభివృద్ధి పనుల యాక్షన్ ప్లాన్ గురించి అధికారులతో సమీక్షించారు. వైరా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మొత్తం కలియ తిరుగుతూ శిథిలమైన భవనాలను పరిశీలించారు. 200 మంది వరకు విద్యార్థులు ఉన్న ఈ కళాశాలలో ల్యాబ్స్, సరిపోను క్లాస్ రూమ్స్ లేకపోవడంతో పాటు శిథిలమైన తరగతి గదుల్లో విద్యా బోధనకు ఇబ్బందిగా ఉందని డిప్యూటీ సీఎంకు కళాశాల ప్రిన్సిపల్ నవీన జ్యోతి వివరించారు.
నూతన తరగతి గదులు, ల్యాబ్స్ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపాలని డిఐఈఓ రవిబాబు ను భట్టి ఆదేశించారు. వైరా రిజర్వాయర్ కాలువ ఆధునికరణ పనులు, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి, వైరా పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం పక్కన 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసారు.